క్లుప్తంగా

దైవజనులకు అవార్డులు

రఘునాథపాలెం: ఉత్తమ సేవలందిస్తున్న దైవ జనులకు తిమోతి గాస్పల్ మినిస్ట్రీస్ ఆధ్వ ర్యాన అవార్డులు అందజేశారు. మండలంలోని పువ్వాడ ఉదయ్‌నగర్‌లో జరిగిన ఈ కార్యక్ర మంలో ఎంపిక చేసిన వారికి అవార్డు అందజేసి సన్మానించారు. ముఖ్యఅతిథిగా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ఎం.తిమోతి పాల్గొనగా జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మంద సంజీవరావు, టీటీసీ వ్యవస్థాపకులు సుద ర్శన్, కొరిగొప్పుల లాజర్, పసలపూడి రమేష్, వెంగళం ఇమ్మానుయేలు, సర్పంచ్ లలిత తదితరులు హాజరయ్యారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు

రఘునాథపాలెం: మండలంలోని గణేశ్వరం ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి గురుకు లాల ప్రవేశ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థు లకు నగరంలోని వై.ప్రసాద్ హాస్పిటల్ వైద్యు లు శుక్రవారం ప్యాడ్లు అందజేశారు. డాక్టర్ వెంకట ప్రశాంత్, డాక్టర్ నెట్టెం సింధూర సహ కారంతో ప్యాడ్లతో పాటు పెన్నులు, వాటర్ బా టిల్స్, పెన్సిళ్లు అందించారు. ప్రధానోపాధ్యా యులు గోపాల్‌రావు, ఉపాధ్యాయులు జ్యోతి, మజ్జర్, విజయలక్ష్మి, అనంత్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న విజయమ్మ

ఖమ్మంరూరల్/నేలకొండపల్లి: ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండల్లాలోని గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుం బాలకు రూ.10వేలు చొప్పున ఎంఎల్‌ఏ కం దాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ శుక్ర వారం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు, ఏ.వెంకన్న, కృష్ణారావు, ఎల్లయ్య, నేలకొండపల్లిలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనలక్ష్మి, ఎంపీపీ రమ్య, ఆయా పంచాయతీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ లు, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు కల్పించాలి



మాట్లాడుతున్న రాధాకృష్ణ

నేలకొండపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతీ ఒక్కరికి పనికల్పిం చాలని కొత్తకొత్తూరు సర్పంచ్ వల్లాల రాధాకృ ష్ణ కోరారు. మండలంలోని కొత్తకొత్తూరు పం చాయతీలో శుక్రవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడగా... పంచాయతీలో పనులకు ఎవరూ ఇబ్బంది పడకుండా పనులు సిద్ధంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఠాకూరు తులసీబాయి, వార్డు సభ్యులు పాగర్తి సుధాకర్, రావెళ్ల జ్యోతిబసు, మాణిక్యం, దేవరశెట్టి రాము, పంచాయతీ కార్యదర్శి బండి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

కండక్టర్లకు శిక్షణ



మాట్లాడుతున్న రామయ్య

ఖమ్మం మామిళ్లగూడెం: ఆర్టీసీ కండక్టర్లకు ఖమ్మం డిపోలో శుక్రవారం ప్రత్యేక శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ట్రైనర్ కిరణ్ వారికి శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో డీవీఎం భవాని ప్రసాద్, ఖమ్మం డిపో సీఐ రామయ్య, కండక్టర్లు పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

కూసుమంచి: మండలంలోని రాజుపేట గ్రామంలోని పేద ముస్లింలకు రంజాన్ పర్వ దినాన్ని పురస్కరించుకుని గ్రేటర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకు లు సమకూర్చగా శుక్రవారం ఎమ్మెల్యే కం దాళఉపేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు నిర్వాహకులు సయ్యద్ ఇమామ్, సీహెచ్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమీపంలోని ఈశ్వరమాధారం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే అక్కడ చిన్నప్పుడు తాను తిరిగిన ప్రదేశాలను చూసి నాటి స్మృతు లను గుర్తు చేసుకున్నారు. గ్రామస్తులతో సరదాగా కాసేపు మాట్లాడారు.

నగరంలో సినిమాలు

తిరుమల	దసరా
వినోద	విరూపాక్ష
సాయిరాం	కిసీ కా భాయ్ కిసీ కి జాన్
ఆదిత్య	బలగం
శ్రీనివాస	రావణాసుర
సుందర్	విడుదల

\- ఖమ్మం గాంధీచౌక్

అడుగుపెడితే పచ్చదనమే..!

పచ్చలహారంగా ఈఆర్వో కార్యాలయం

- పూలు, పండ్లు, నీడనిచ్చే మొక్కలతో కళకళ
- ఎండవేడిని దూరం చేస్తున్న చెట్లు



మొక్కలకు నీళ్లు పెడుతున్న శేషగిరిరావు



విద్యుత్ ఈఆర్వో కార్యాలయంలో పచ్చని చెట్లు

ఖమ్మంవ్యవసాయం: ప్రభుత్వ కార్యాలయం అంటే ఎక్కడ చూసినా పిచ్చిమొక్కలు, నిర్వహణ లేకపోవ డంతో అపరిశుభ్రంగా ఆవరణ.. కాసేపు కూర్చుం దామంటే నిలువ నీడ లేని పరిసరాలు... సహజం గా అందరికీ ఇలాంటి భావనే ఉంటుంది. కానీ ఒక్క సారి ఖమ్మం ఇల్లెందు క్రాస్ రోడ్డులోని విద్యుత్ రెవెన్యూ (ఈఆర్వో) కార్యాలయానికి వెళ్తే మీ భావన మార్చుకోవాల్సి ఉంటుంది. ఎందుకం టారా? ఈ విద్యుత్ కార్యాలయం హరితవనాన్ని తలపిస్తోంది. పూలు, పండ్లు, నీడనిచ్చే మొక్కలు, చెట్లతో పచ్చదనం కనువిందు చేస్తోంది. ప్రస్తుతం వేసవి సీజన్‌లో బయట అంతా ఎండలు తీవ్రంగా ఉంటే ఈ కార్యాలయంలో అడుగుపెడితే మాత్రం చెట్లు, మొక్కల కారణంగా ఎండ ప్రభావం లేకపో వడంతో సేద తీరేందుకు సిమెంట్ బల్లలు కూడా ఉండడంతో కాసేపు కూర్చుని సేద తీరాలని అనిపి స్తుంది. కార్యాలయంలోకి అడుగుపెడితే నీడనిచ్చే చెట్లే కాదు.. పండ్లు, పూల చెట్లు కూడా కనిపిస్తాయి. మందార, గన్నేరు, సన్నజాజి వంటి పూల మొక్కల తో పాటు పండ్ల చెట్లు మామిడి, దానిమ్మ, జామ, నిమ్మ, నారింజ, గిన్నె చెట్లతో పాటు మారేడు, అడవి ఉసిరి, బాదాం చెట్లు.. నీడనిచ్చే గానుగ, కదంబం, వేప చెట్లతో ఈ కార్యాలయం పచ్చల హారంగా దర్శనమిస్తోంది.

ఒక్క ఉద్యోగితో మొదలై..

విద్యుత్ శాఖలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న తక్కెళ్లపల్లి శేషగిరిరావుకు మొక్కలంటే ప్రాణం. దీంతో కార్యాలయాన్ని పచ్చలహారంగా మార్చాలనే భావనతో ఓ అడుగు ముందుకేశారు. ఆయన ఆలోచనకు ఉన్నతాధికారులు, సహోద్యోగు లు సహకారం అందించడంతో ఈఆర్వో కార్యా లయ ఆవరణలో మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. అశ్వారావుపేట నర్సరీల నుంచి భిన్న మైన మొక్కలను తెప్పించి కార్యాలయ ప్రాంగణం లో నాటారు. 2014 నుంచి ఈ కార్యాలయంతో శేష గిరిరావుకు అనుబంధం ఉంది. 2017 వరకు ఇదే కార్యాలయంలో పనిచేసిన ఆయన 2017 నుంచి 2020 వరకు సర్కిల్ కార్యాలయంలో పనిచేశారు. మళ్లీ బదిలీపై ఈఆర్వో కార్యాలయానికి వచ్చారు. నిత్యం విధులు నిర్వహిస్తూనే ఉదయం, సాయం త్రం వేళ సహచర ఉద్యోగులు, సిబ్బంది సహకారం తో మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యగా మారింది. విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈగా పనిచేసిన ధన్‌సింగ్ చేతుల మీదుగా నాటించిన మామిడి మొక్క ఇప్పుడు ఫలాలను ఇస్తోంది. ప్రస్తుత సర్కిల్ ఎస్ఈ సురేందర్, ఏఏఓ శ్రీధర్, జేఏఓ మౌలాలి, సిబ్బంది మెహబూబీ, మొహరున్నీసా తదితరుల సహకారంతో కార్యా లయ ప్రాంగణం పచ్చని చెట్లతో పరిఢవిల్లుతోంది.



మామిడి, జామ చెట్లు

అందరి సహకారంతోనే..

వ్యవసాయ కుటుంబంలో జన్మించా. వ్యవసాయం, పంటలు, పచ్చని చెట్లన్నా అమితమైన ఇష్టం. అం దుకే ఉద్యోగం చేసే కార్యాలయంలో అందరి సహ కారంతో మొక్కలు నాటా. ప్రాణ వాయువును ఇచ్చేది మొక్కలు. ఆ మొక్కలను పెంచే ఆలోచన ప్రతీ ఒక్కరిలో రావాలి. తద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది.

– టి.శేషగిరిరావు, జేఏఓ, విద్యుత్ శాఖ

ధాన్యం కొనుగోలుకు మిల్లులు కేటాయించాలి



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

ఖమ్మంమయూరిసెంటర్: రబీ సీజన్‌లో పండిన ధాన్యం కొనుగోలుకు అవసరమైన మిల్లులు కేటాయించాలని, మొక్కజొన్నలు మార్క్‌ఫెడ్‌తో ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాం డ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్య క్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిల్లులు కేటాయింపు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసినా ఉపయోగంలేద న్నారు. పెండింగ్‌లో ఉన్న రైతుబంధు నిధులు విడు దల చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలం గాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాతా భాస్కరరావు, రాయల వెంకటేశ్వరరావు, ఎస్‌కె.వీ ఎరాసాహెబ్, బిక్కసాని గంగాధర్, గోడవర్తి నాగేశ్వ రరావు, బింగి రమేష్, కునుపూడి మధు, అర్వపల్లి గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలాయపాలెం: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మం గీలాల్, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ కోరారు. మండ లంలోని పాతర్లపాడు గ్రామంలో రెండవదశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీఓ జయరాం, ఏపీఓ నర్సిం హారావు సర్పంచ్ తమిర రామ్మోహన్‌రెడ్డి, వైద్యా ధికారి పావని, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలంలోని అమ్మగూడెంలో శుక్ర వారం కంటివెలుగు కార్యక్రమంను ఎంపీపీ వజ్జా రమ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీఓ కె.జమలారెడ్డి, సర్పంచ్ గండు సతీష్, కంటి వెలుగు వైద్యాధికారి రాధాకృష్ణ, పంచాయతీ కార్య దర్శి కోటేశ్వరరావు, పీహెచ్‌ఎన్ కె.వాణి, ఏఎన్‌యం పద్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి గేదె మృతి

తిరుమలాయపాలెం: మండలంలోని బీరోలులో విద్యుదాఘాతంతో శుక్రవారం పాడిగేదె మృతి చెం దింది. గ్రామానికి చెందిన రైతు కమటం వీరస్వామి తన గేదెను మేత కోసం తీసుకెళ్తుండగా విద్యుత్ స్తంభం వద్ద కిందకు వేలాడుతున్న వైర్లు తాకడంతో షాక్ గురై మృతి చెందింది. కాగా, తీగలు వేలాడు తున్న విషయాన్ని విద్యుత్ అధికారుల దృష్టికి తీసు కవెళ్లినా పట్టించుకోకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు.

పేదలకు భూములు పంచాలి

తిరుమలాయపాలెం: పేదలకు భూములు పం చాలని, రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి తిమ్మిడి హన్మం తరావు డిమాండ్ చేశారు. మండలంలోని బచ్చోడు లో శుక్రవారం ఈ నెల 25, 26, 27 తేదీల్లో భువన గిరిలో జరిగే ఏఐకేఎంఎస్ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, రామచంద్రు, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

కూసుమంచి: ఈ నెల 24, 25 తేదీల్లో సూర్యాపే టలో జరిగే అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయా లని సంఘం జిల్లా అధ్యక్షుడు బజ్జూరి వెంకట్రావి ఎరెడ్డి కోరారు. శుక్రవారం కూసుమంచిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డారు. దేశం మతోన్మాదం, కార్పొరేట్ ప్రైవేటీకరణ దిశగా సాగుతుండగా పాలకులు రైతుల గురించి ఆలోచించే పరిస్థితి లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తున్నాయని రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం ఇందుకు నిద ర్శనమన్నారు. నాయకులు ఎస్‌కె.ఖాసీం, మాతంగి రామస్వామి, చెరకుపల్లి వీరయ్య, మురళీ, నాగయ్య, హట్యా, ప్రసాద్, అప్పారావు, మగ్యా, సుదర్శన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



రెజొనెన్స్ శ్రీ నగర్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీఐ శ్రీహరి, డైరెక్టర్లు శ్రీధర్‌రావు, కృష్ణవేణి



పట్టాలు అందుకున్న విద్యార్థులతో ఏసీపీ గణేష్, సర్వజ్ఞ డైరెక్టర్ నాగేంద్రకుమార్

ఖమ్మం సహకారనగర్: నగరంలోని రెజొనెన్స్ శ్రీన గర్ కాలనీలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపురం హవేలి సీఐ(ఖమ్మం అర్బన్) టి.శ్రీహరి, డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణిల తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారం భించారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించి అభినందించారు. ప్రిన్సిపాల్ ఎం.ప్రసన్న కుమార్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

సర్వజ్ఞలో..

నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, నీలిమలు తెలిపారు. ముఖ్య అతిథిగా ఏసీపీ గణేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పట్టాలు అం దించారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ సత్య నారాయణ, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'రాధే.. కృష్ణ' పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న సినీ ప్రముఖులు

కూసుమంచి: మండలంలోని ముత్యాలగూడెం కు చెందిన ఊడుగు సుధాకర్ ఎస్వీ క్రియేషన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న రాధే..కృష్ణ సినిమా పోస్ట ర్లను శుక్రవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. దర్శకురాలు నందినీరెడ్డి, నిర్మాత రామ్ తాళ్లూరి, నటుడు సత్యం రాజేష్, కథా రచయిత బీవీఎస్.రవి తదితరులు పోస్టర్లు విడుదల చేసి మాట్లాడారు. ఈచిత్రానికి ఎస్‌కే.ఇస్మాయిల్ దర్శకత్వం వహించగా సైదు లు హీరోగా నటిస్తున్నారని నిర్మాత సుధాకర్ తెలిపారు.

వైద్యకళాశాల హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా రామకృష్ణ



ప్రిన్సిపాల్‌కు రిపోర్టు చేస్తున్న రామకృష్ణ

ఖమ్మం వైద్యవిభాగం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహి స్తున్న పెద్దినేని రామకృష్ణకు ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు శుక్ర వారం డీఎంహెచ్‌ఓ మాలతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, సూపరింటెండెంట్ బి. వెంకటే శ్వర్లు, ఆర్‌ఎంఓ బి. శ్రీనివాసరావుకు రిపోర్టు చేశారు.

ఎమ్మెల్యేకు వినతి

కూసుమంచి: నాలుగేళ్ల ప్రొహిబీషనరీ పూర్తి చేసుకున్న తమకు ఉద్యోగాలు రెగ్యులర్ చేయా లని పాలేరు నియోజకవర్గంలోని జూనియర్ గ్రామ కార్యదర్శులు శుక్రవారం ఎమ్మెల్యే కం దాల ఉపేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అంద జేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు ఈ మేరకు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు.

భక్త రామదాసు సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం

నేలకొండపల్లి: మండల కేంద్రంలో ఎస్‌బీఐ వద్ద భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యం లో శుక్రవారం చలివేంద్రం ప్రారంభించారు. ఎస్‌బీఐ మేనేజర్ బీ.వెంకటేశ్వర్లు సహకారం తో మజ్జిగ పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు యలమద్ది లెనిన్, కార్యదర్శి పాలడుగు పూర్ణ చందర్‌ప్రసాద్, కోశాధికారి భువనగిరి యుగం ధర్, వలంచెట్ల భాస్కర్, జగన్‌మోహన్‌రావు, వెంకటాచలం, గణపతిరావు, తిరపయ్య, లిం గస్వామి, నారాయణరావు, వెంకటరమణ గుప్తా, దోసపాటి చంద్రశేఖర్, రామయ్య, కడి యాల నరేష్ పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

- రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ముస్లింలకు ఖర్జూరా తినిపిస్తున్న మంత్రి పువ్వాడ

ఖమ్మం మామిళ్లగూడెం: మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఖమ్మం 37వ డివిజన్ జమా మసీదులో శుక్రవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్ష విరమించిన ముస్లింలకు ఖర్జూరా తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ముక్తార్, తాజుద్దీన్, అజీజ్, ఎం .ఏ.కరీం, ఆశ్రిఫ్, రఫీక్, సలీం, తాజుద్దీన్, ఫరీద్, పగడాల నాగరాజు పాల్గొన్నారు.

మంత్రికి కలిసిన డెయిరీ అధికారులు

ఖమ్మంవ్యవసాయం/ఖమ్మం సహకారనగర్: ఖమ్మం పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమా ఖ్య(విజయ డెయిరీ) అధికారులు రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల డీడీగా బాధ్యతలు స్వీకరించిన ఏ.కుమారస్వామి, మేనేజర్ సిద్దేశ్వర్‌తో పాటు ఉద్యోగులు అశోక్‌కుమార్, భాస్కర్, రమణ తదితరులు మంత్రిని కలవగా.. డెయిరీని అభివృద్ధి పథంలో నడవాలని సూచిం చారు. కాగా, బీఆర్‌ఎస్ నాయకుడు, పులిపాటి విద్యాసంస్థల చైర్మన్ పులిపాటి ప్రసాద్‌ను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పరామర్శించారు. పులిపాటి ప్రసాద్ తండ్రి నర్సింహారావు ఇటీవల మృతి చెందగా. ఆయన కుటుంబాన్ని మంత్రితో పాటు బీఆర్‌ఎస్ నాయకులు పగడాల నాగరాజు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు తదితరులు పరామర్శిం చి మాట్లాడారు.



నర్సింహారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి పువ్వాడ, నాయకులు

ఎమ్మెల్యే కందాళ ఆధ్వర్యంలో..



ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి: కూసుమంచిలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ముస్లింలకు తెలంగాణా ప్రభుత్వ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పాల్గొని ముస్లిం లకు ఇఫ్తార్ విందును వడ్డించారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి

కూసుమంచి: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ సంపదను అంబానీ, ఆదానీలకు కట్టబెడుతుందని, ఆర్థిక అసమానతలను పెంచి పోషిస్తుందని అం దుకే ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పాలేరు గ్రామంలో టీపీ సీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన హాథ్ సే హాథ్ జోడోయాత్ర నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మట్టె గురవయ్య, నాయకు లు ఎడవెల్లి రాంరెడ్డి, దాసరి వెంకన్న, బండ్ల సోమిరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న పువ్వాళ్ల, రాయల

పాడి గేదెల పంపిణీ అమలు ఎప్పుడో..?



సమావేశంలో మాట్లాడుతున్న మల్లిబాబు

ఖమ్మం అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం కార్పొరే షన్ పరిధిలోని కురుమ యాదవులకు పాడి గేదెలు ఇస్తామన్న హామీ అమలెప్పుడు అవుతుందని డీసీసీబీ డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం నగరంలోని యాదవ మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ... గొర్రెల పెంపకం వల్ల రోడ్లు పాడవుతుం దని, గొర్రెలకు ప్రత్యామ్నాయంగా పాడి గేదెలు ఇస్తామన్న ప్రభుత్వం నేటి వరకు ఇవ్వలేదన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ కురుమ యాదవులకి గొర్రె లు, కార్పొరేషన్ పరిధిలో వలస వచ్చి వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు తదితర సమస్యలు పరిష్క రించాలన్నారు. లిక్కి కృష్ణారావు, బండారు ప్రభాక ర్, సత్తి వెంకన్న, యాదాల నాగేశ్వరరావు, కాసు మల్లేష్, బత్తుల నాగేశ్వరరావు, మేడుదుల మల్లేష్, కన్నబోయిన రవి, దుద్దుకూరి చందర్‌రావు, వెం కన్న, శ్రీనివాసరావు, మహేష్, రవి పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ



ఖమ్మంమయూరిసెంటర్: రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న కృష్ణమోహన్

ఖమ్మంమయూరిసెంటర్: వైఎస్సార్‌టీపీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తుంపాల కృష్ణమో హన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖానాపురంలోని పార్టీ కార్యాలయం వద్ద ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఖమ్మం అసెంబ్లీ బూత్ కన్వీనర్ మర్రి శ్రీనివాస్, నగర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి.సత్యనారాయణ, మహిళ నాయకురాలు వన పర్ల అరుణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

సీపీఎం వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో 23వ డివిజన్ లో రంజాన్ మాసం సందర్భంగా పలువు రికి రంజాన్ కిట్స్ (తోఫా) అందజేశారు. జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు వై.విక్రమ్, ఎంఏ.జబ్బర్, పిట్టల రవి, బేగం, దాసరి నాగేశ్వరరావు, అజితా, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బా రావు, సరస్వతి, పి.రవి, గౌస్, నర్సింగ్ కృష్ణారావు, శ్రీను, సత్తార్, నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

టీడీపీ ఆధ్వర్యంలో..

ఖమ్మంఅర్బన్: టీడీపీ నగర కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సంద ర్భంగా టీడీపీ నగర కో ఆర్డినేటర్ వి.విజయ్ మాట్లాడగా నాగళ్ల మురళి, ఇమామ్ పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలంలోని పైనంపల్లి గ్రామం లో రంజాన్ కానుకలను డీసీఎంఎస్ డైరెక్టర్ నాగు బండి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. సర్పంచ్ కొం డ్రు విజయలక్ష్మి, ఎంపీటీసీ ఉసిరికాయల లక్ష్మయ్య, ముస్లిం కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.రాజేశ్వర పురంలో రంజాన్ కానుకలను కమిటీ అధ్యక్షుడు షేక్ సొందుమియా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఉపాధ్యక్షుడు సిద్ధయ్య పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని వెంకటగిరి, ఇం దిరమ్మ కాలనీ, కోటనారాయణపురంలో 250 మం ది ముస్లిం మహిళలకు మాజీ సర్పంచ్ భైరు హరినాథ్‌బాబు చీరలను పంపిణీ చేశారు. కందు కూరి వెంకటనారాయణ, యాసిన్, జాఫర్, మౌలాలి, జబ్బర్, సంగాని. వెంకటేష్, డి.ముత్తేశం, సిహెచ్.సైదులు, ఎం.వెంకట్, నాగరాజు, ఉపేంద ర్, పుల్లారావు, రషీద్, కిరణ్ పాల్గొన్నారు.




ఖమ్మంరూరల్: చీరలు పంపిణీ చేస్తున్న హరినాథబాబు, తదితరులు

మదార్ సాహెబ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో...

తిరుమలాయపాలెం: మదార్ సాహెబ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని జింక లగూడెంలో ట్రస్టు చైర్మన్ సయ్యద్ ఇమామ్ రం జాన్ కిట్లను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధ పడుతున్న ఎండీ.కరీంకి రూ.10వేలు, తల్లిదండ్రు లను కోల్పోయి అనాథగా మిగిలిన తిరుమలాయ పాలెంకు చెందిన చీమ సింధుకి రూ.10వేలు అం దించారు. 30 మంది ఒంటరి మహిళలకు రూ.2 వేలు చీరలు పంపిణీ చేశారు. మత పెద్దలు మౌలానా, ఎండి.బడ్డి ఉజ్జమా, జహంగీర్, సిలార్, సైదా తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంఅర్బన్: తోఫా అందజేస్తున్న నాయకులు



తిరుమలాయపాలెం: జింకలగూడెంలో..